ప్రజావేదిక PRAJA VEDICA TELUGU DAILY
ఆదివారం
09 నవంబర్ 2025

# కోరుట్ల మైనార్టీ వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ కోరుట్ల అధ్యక్షునిగా మహమ్మద్ చాంద్ పాషా.

## కార్యదర్శిగా మహమ్మద్ అలీ ఏకగ్రీవంగా ఎన్నిక.



జగిత్యాల నవంబర్ 8 ప్రజావేదిక న్యూస్
జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని జి ఎస్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మైనారిటీ వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశం విజయవంతంగా నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అన్ని యూనియన్ల వారు టియుడబ్ల్యూజేయు ఐజేయు, టీయూడబ్ల్యూజేయు హెచ్143, డబ్ల్యూజేఐ, టిడబ్ల్యూజేఎ , టీయుడబ్ల్యూజెఎఫ్ , అలాగే కోరుట్ల ప్రెస్ క్లబ్ కార్యవర్గం, ఐజేయు ప్రెస్ క్లబ్ కార్యవర్గం, మైనారిటీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులు , పాల్గొని అన్ని యూనియన్ల , అన్ని ప్రెస్ క్లబ్ ల సహకారంతో, మైనారిటీ వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల అంగీకారంతో నూతన కార్యవర్గం విజయవంతంగా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ కార్యవర్గం ఏర్పాటుకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్, ఐజెయు జాతీయ కౌన్సిల్ మెంబర్ రంగారావు,
తెలంగాణ ఎస్టేట్ వర్కింగ్
జర్నలిస్ట్ అసోసియేషన్ ఎస్టేట్ ప్రెసిడెంట్ టైగర్ హలీ నవాబ్,
ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఆకుల మల్లికార్జున్,
ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు, చౌలా నవీన్, నూతన కార్యవర్గాన్ని ఏర్పాటుకు తమ వంతు సహాయ సహకారాలు అంధచేశారు.

ఈ సందర్భంగా మైనార్టీ వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ నూతన కమిటీ లో
గౌరవ అధ్యక్షులుగా ఎం.ఏ.సలీంఫరూఖీ
ముఖ్య సలహాదారులుగా ఇలియాస్ అహ్మద్ ఖాన్,
లీగల్ అడ్వైజర్ గా మహమ్మద్ అన్నస్,
అధ్యక్షులుగా మహమ్మద్ చాంద్ పాషా,
ఉపాధ్యక్షులుగా ఎం.డి.హైమద్,
ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ అలీ,
సహాయ కార్యదర్శిగా ఎం.డి.యూసుఫ్,
కోశాధికారిగా మహమ్మద్ నజీబ్ఉల్లా,
ఈసీ మెంబర్లుగా ఎండి యునుస్ , సుమేర్ , అబ్దుల్ రహీం, లను ఎన్నుకోవడం జరిగింది.
అలాగే సభ్యులుగా ముసవీర్, సాజిత్ అలీ, అబ్దుల్ రబ్ , ఎస్.కె.సాదిక్ , ఎం.డి ఖిజార్ , ఎం.డి సాదిక్, ఎం.డి.ఆరిఫ్ అలీ, జాకీర్ హుస్సేన్ సబ్యులుగా ఉన్నారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు అయినా సందర్భంగా కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ కార్యవర్గం ప్రజలకు ఉపయోగపడే మంచి పనులు చేస్తూ, ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజాభిమానాలు పొందాలని, అలాగే సామాజిక సేవలో ముందుండాలని, ఎలాంటి ఆసాంఘిక కార్యక్రమాలకు చోటు ఇవ్వకుండా మంచి పేరు సంపాదించుకోవాలని సూచించారు.

అలాగే మా అన్ని యూనియన్ల సహాయ సహకారాలు మీకు ఉంటాయని, ఈ కార్యవర్గంలో మైనార్టీ వర్కింగ్ జర్నలిస్టులు చాలామంది జాయిన్ అవ్వడం జరిగింది.

ఇంకా ఎవరైనా వర్కింగ్ జర్నలిస్టులు ఉంటే వారిని కూడా ఈ కార్యవర్గంలో చేర్చుకోవాలని మునుముందు మైనార్టీ వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ చాలా ఉన్నత స్థాయిలో ఎదిగి ప్రజల్లో మంచి పేరు సంపాదించాలని కోరారు.

ఈ సందర్భంగా వారు నూతన కార్యవర్గానికి శాలువాలతో సన్మానించి సత్కరించారు.

ఈ సందర్భంగా మైనార్టీ వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం మాట్లాడుతూ మా మీద నమ్మకంతో మమ్మల్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం చాలా సంతోషమని అలాగే మాపై ఉంచిన ఈ బాధ్యతని సక్రమంగా నెరవేస్తామని , అసోసియేషన్ బలోపేతానికి కృషి చేస్తామని వారు తెలిపారు.
మాకు ఈ కార్యవర్గంలో బాధ్యత అప్పజెప్పినందుకు మా యొక్క పదవిని యూనియన్ అభివృద్ధి కొరకు, ప్రజలకు మంచి సేవ చేయడం కొరకు, సామాజిక సేవ కొరకు, ఎవర్ని కించపరచకుండా మతసామరస్యానికి అతీతంగా అన్ని కులాల వారికి సోదర భావంతో కలుపుకుని ముందుకెళ్తామని మేము మా కర్తవని నెరవేస్తామని తెలుపడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న అన్ని యూనియన్లలకు అలాగే అన్ని ప్రెస్ క్లబ్ లకు చెందిన ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముఖ్యర చంద్రశేఖర్, ఐజెయు జాతీయ కౌన్సిల్ సభ్యులు బి.రంగారావు, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఆకుల మల్లికార్జున్, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు చౌలా.నవీన్, టియుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు అలీ నవాబ్, సీనియర్ పాత్రికేయులు ముసవీర్, సాజిత్ అలీ, ఎండి అహ్మద్, మహమ్మద్ అన్నస్, నజీబుల్లా, మహమ్మద్ అలీ, యునుస్, రహీం, ఎస్.కే సాదిక్, ఎం.డి ఖిజార్ , ఎం.డి సాదిక్, ఎం.డి.ఆరిఫ్ అలీ, జాకీర్ హుస్సేన్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.


# మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు.




ఖమ్మం నవంబర్ 8 ప్రజా వేదిక న్యూస్ :
తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం క్యాంపు కార్యాలయంలో శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, ఇతర నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి, మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి, నాయకత్వంలో రాష్ట్రంలో సంక్షేమ పాలన వేగం పెరిగిందన్నారు. ప్రజల అవసరాలకే ప్రాధాన్యత ఇచ్చే విధానంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలేరు, ఖమ్మంతో పాటు జిల్లాలోని వివిధ నియోజకవర్గాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వర్క్ ఫ్రమ్ లీవ్

- తీవ్ర పని ఒత్తిడి, యాజమాన్యాల టార్గెట్లే కారణాలు
- భారత ఉద్యోగుల్లో కొత్త ధోరణి
- సెలవు తీసుకొని మరీ ఆఫీస్ పనుల నిర్వహణ
- ప్రభుత్వాల నియంత్రణ, పర్యవేక్షణ కరువు
- శ్రమ దోపిడీ, మానసిక, శారీరక ఒత్తిళ్లలో ఉద్యోగులు
- హెచ్చరిస్తున్న నిపుణులు



రాజు ఒక కంపెనీలో ఉద్యోగి. సోమవారం ఉద యం ఆఫీస్‌కు వెళ్లకుండా సెలవు తీసుకున్నాడు. అయితే ఆయన తీసుకున్న ఆ లీవ్ తనకు విశ్రాంతి కోసమో, కుటుంబంతో గడపడం కోసమో, ఇతర ఏదైనా వ్యక్తిగత పనులను పూర్తి చేసుకోవడం కోసమో కాదు.. ఆఫీస్‌కు సంబంధించిన తన డిజైన్ ప్రాజెక్ట్‌ను ప్రశాంతమైన వాతావరణంలో పూర్తి చేయడం కోసం. ఆఫీస్‌లో ఉండే వర్క్‌లోడ్, రెగ్యులర్ మీటింగ్స్, టార్గెట్స్ వంటివి ఆయనను తన పనిని విశ్రాంతిగా పూర్తి చేసుకోనివ్వక పోవటంతో సెలవు తీసుకొని మరీ ఇలా చేశాడు. రాజు తీసుకున్న లీవ్ ఆఫీస్ పని కోసమన్నది యాజమాన్యానికి కూడా తెలియదు. ఇలా రాజులాంటి పరిస్థితిని ఎదుర్కొంటున్న ఉద్యోగులు దేశంలో అనేక మంది ఉన్నారు. భారత ఉద్యోగుల్లో కొత్తగా ఇలాంటి ధోరణి పెరుగుతున్నది. ఒక ఉద్యోగి సెలవు తీసుకోవడం అంటే విశ్రాంతి కోసం కాదనీ, ఆఫీస్ ఒత్తిడి నుంచి దూరంగా కాసేపు శాంతిగా పని చేసుకునే ప్రయత్నమని నిపుణులు చెప్తున్నారు. ఈ విధానాన్ని వారు కాస్త వ్యంగ్యంగా 'వర్క్-ఫ్రమ్- లీవ్' గా పిలుస్తున్నారు. ఉద్యోగులపై యాజ మాన్యాలు ఒత్తిడిని తగ్గించాలనీ, ఈ విషయంలో ప్రభుత్వ నియంత్రణ, పర్యవేక్షణ పెరగాలని వారు సూచిస్తున్నారు.

**టీచర్లదీ అదే బాధ**

భారత్‌లోని విద్యారంగంలో భాగస్వామ్యమైన ఉపాధ్యాయులు కూడా ఇవే పని పరిస్థితులను ఎదుర్కొం టున్నారు. చారూ మాథూర్ (57) ఢిల్లీలోని ఒక ప్రయివేటు స్కూల్‌లో హిందీ టీచర్‌గా పని చేస్తున్నారు. "బోధన కేవలం క్లాస్‌రూమ్ వరకే పరిమితం కాదు. మేము చాలా అడ్మినిస్ట్రేటివ్ పనులు, స్టూడెంట్ డేటాబేస్‌లు ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలి. టెక్నాలజీ అంతగా రాని వారికి ఇందుకు రెండింతల సమయం పడు తుంది. ఫ్రీ పీరియడ్‌లో ఇతర బాధ్యత లుంటాయి. దీంతో మా పనిని పూర్తి చేసేందుకు సమయం దొరకదు. అందేకే పనిని పూర్తి చేసేందుకు టీచర్లు సెలవు తీసు కుంటారు. ఇవన్నీ మానసికంగా, శారీర కంగా అలసటను కలిగిస్తున్నాయి" అని ఆవేదనను వ్యక్తం చేశారు.

**సృజనాత్మక రంగంలో కాస్త స్పేస్ కావాలి**

శివం సచ్‌దేవా నోయిడాలోని ఒక లగ్జరీ బ్రాండ్ సీనియర్ గ్రాఫిక్ డిజైనర్. "మీటింగ్స్, టీమ్‌కాల్స్, బ్రేక్‌టైమ్.. ఇవన్నీ ప్రొడక్టివ్ అవర్స్‌ను దెబ్బ తీస్తాయి. క్రియేటివ్ ఫీల్డ్‌లో ఉన్నవాళ్లకు ప్రశాంత వాతావరణం అవసరం. కానీ ఇక్కడ ఒత్తిడి చాలా ఎక్కువ. రాత్రి ఎంత త్వరగా ఇంటికి వెళ్లినా.. చివరికి సెలవు తీసుకొని కేటాయించిన పనిని,
పెండింగ్ టాస్క్‌ను పూర్తి చేయాల్సి వస్తుంది" అని అన్నాడు.

**క్రియేటివ్, మీడియా రంగాల్లోనూ..**

దీక్షారారు ఒక ఫీచర్స్ రైటర్. ఆమె తనకు ఎదురైన అనుభవాన్ని వివరించారు. "కొన్ని ఆర్టికల్స్‌కు ఎక్కువ, లోతైన పరిశోధన అవసరం. ఇందుకు తగినట్టుగానే ఎక్కువ సమయం వెచ్చించాల్సి ఉంటుంది. కానీ అంతలోనే నాకు కొత్త అసైన్‌మెంట్స్, టాస్క్‌లు వస్తాయి. అందుకే.. ప్రతి రెండు మూడు నెలలకు ఒకసారి సెలవు తీసుకొని పాత పనులు పూర్తి చేస్తాను" అని ఆమె చెప్పారు. సిమ్రన్ అనే ఒక పీఆర్ ప్రొఫెషనల్ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆఫీస్‌లో తనకు ఇచ్చిన ఒక ముఖ్యమైన టాస్క్‌ను పూర్తి చేసేందుకు సెలవు తీసుకోవాల్సి వచ్చిందని గుర్తు చేసుకున్నారు.

**భారత్‌లో ఓవర్‌వర్క్ కల్చర్**

ఉద్యోగుల్లో ఇలాంటి ధోరణి భారత్‌లో వ్యాపించిన ఓవర్‌వర్క్ కల్చర్‌కు సూచనగా నిపుణులు, మేధావులు చెప్తున్నారు. భారత్‌లో అధిక పని వేళల సంస్కృతిని వారు ఎత్తి చూపుతున్నారు. భారత ఉద్యోగుల్లో 51 శాతం మంది వారానికి 49 గంటల కంటే ఎక్కువ పని చేస్తున్నారని గణాంకాలు చెప్తున్నాయి. ఈ విషయంలో భారత్ ప్రపంచంలోనే రెండో స్థానంలో ఉండటం ఆందోళనకరమైన విషయమని అంటున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ), అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ)ల అధ్యయనం ప్రకారం.. వారానికి పరిమిత పని గంటల కంటే ఎక్కువ పని చేస్తే స్ట్రోక్ వచ్చే ప్రమాదం 35 శాతం పెరుగుతుంది. అలాగే గుండె సంబంధ వ్యాధితో మరణాలు 17 శాతం పెరుగుతాయి.

న్యూఢిల్లీ : సాధారణంగా మనం సెలవు తీసుకుంటే ఇంటి పనులు, కుటుంబ కార్యక్రమాలు, డాక్టర్ అపాయింట్‌మెంట్, పిల్లల స్కూల్ ఫంక్షన్ వంటి ఇతర అవసరాల కోసం వినియోగిస్తుంటాం. ఆ సమయంలో ఆఫీస్ పనితో సంబంధమే ఉండదు. అయితే భారత్‌లో మారుతున్న పని సంస్కృతి, పెరుగుతున్న శ్రమ దోపిడీ, అమలు కాని చట్టాల కారణంగా ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారు. దీంతో ఇప్పుడు చాలా మంది ఉద్యోగులు ఆఫీస్ పనులు పూర్తి చేసుకోవడానికి సెలవులు తీసుకోవడాన్నే మార్గంగా భావిస్తున్నారు. ఈ 'వర్క్-ఫ్రమ్-లీవ్' ధోరణిపై దేశవ్యాప్తంగా తీవ్ర చర్చ నడుస్తున్నది. ఈ నేపథ్యంలో పలువురు ఉద్యోగులు ఆన్‌లైన్ వేదికగా తమ బాధలను వ్యక్తం చేస్తున్నారు. ఒక ఇన్‌ఫ్ల్యూయెన్సర్ కూడా ఈ ధోరణికి సంబంధించి ఇటీవల ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక వీడియో పోస్ట్ చేశాడు. ఆ వీడియోకు స్పందనగా వందలాది మంది ఉద్యోగులు తమ స్పందనను తెలియజేశారు. "అనవసరపు మీటింగ్‌లు, అంతరాయం కలిగించే అదనపు పనుల నుంచి దూరంగా.. ఆఫీస్‌లో నాకు కేటాయించిన పనిని పూర్తి చేసేందుకు సెలవు తీసుకుంటా" అని ఒకరు తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. "నాకు మేనేజర్, క్లయింట్లు అంతరాయం కలిగించకుండా కాస్త ప్రశాంతంగా పని చేసుకునేందుకు నేను సెలవు తీసుకునేవాడిని.." అని మరొక నెటిజన్ తన అనుభవాన్ని పంచుకున్నాడు. అయితే ఇదంతా వినడానికి వింతగా అనిపించినా.. భారత్‌లోని లక్షలాది మంది ఉద్యోగులు ఎదుర్కొంటున్న పరిస్థితి ఇదే.

**వ్యవస్థలో సమస్య..ఉద్యోగుల్లో కాదు**

భారత్‌లో ఇలాంటి పని పరిస్థితులు ప్రశాంతమైన వర్క్ కల్చర్‌ను చెడగొడతాయని నిపుణులు చెప్తున్నారు. 'యెస్ బాస్' అనే కార్పొరేట్ కల్చర్, సరిహద్దులు పెట్టుకోలేకపోవడం వల్లే ఇలా జరుగుతోందని దుబారులో పని చేస్తున్న ఐటీ ప్రొఫెషనల్ ఉమాంగ్ సిన్హా అంటున్నారు. అనవసరపు మీటింగ్‌లకు హాజరయ్యే బదులు ఉద్యోగులు తమ సీనియర్లతో మాట్లాడాలని సూచిస్తున్నారు.ఈ విషయంలో కంపెనీలు కూడా బాధ్యత తీసుకోవాలని హెచ్‌ఆర్ కన్సల్టెంట్ సూర్య శేఖర్ దేవ్‌నాథ్ అంటున్నారు. "ఉద్యోగి పని దినంలో సగం సమయం మీటింగ్‌లు, ఈమెయిల్స్‌కే పోతోంది. ప్రొడక్టివ్ వర్క్ కోసం సమయం ఉండటం లేదు" అని ఆయన అన్నారు. సంస్థలు ఫోకస్ అవర్స్, నో-మీటింగ్ డేస్, సైలెంట్ బ్లాక్స్ వంటివి అమలు చేయాలని సూచించారు. ఉద్యోగులకు విశ్రాంతి కోసం సెలవు అనే విధానాన్ని ప్రోత్సహించాలని అన్నారు. ఎక్కువ పని గంటలు అంటే ఎక్కువ అవుట్‌పుట్ అనే అపోహ నుంచి సంస్థలు బయట పడాలని సూచిస్తున్నారు. నిజమైన ప్రొడక్టివిటీ మానసిక ఆరోగ్యం, స్పష్టత, ప్రాధాన్యతా క్రమం నుంచే వస్తుందని ఆయన చెప్తున్నారు.